నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 11-2-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 168 | పేజీలు:4 | వెల: రూ.1/-

ఒమర్ అబ్దుల్లా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం

-సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసిన ఒమర్ సోదరి సారా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): జమ్మూ-కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను ప్రజా భద్రత చట్టం(పీఎస్ఏ) కింద నిర్బంధించడాన్ని సవాల్ చేస్తూ ఆయన సోదరి సారా అబ్దుల్లా పైలట్ సుప్రీం కోర్టు ఆశ్రయించారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలన్న ఆమె అభ్యర్థనను సోమవారం జస్టిస్ ఎన్.వి.రమణ నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. అరెస్టు వల్ల అబ్దుల్లా జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం వాటిల్లుతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ అబ్దుల్లా అరెస్టును సవాల్ చేస్తూ హెబియస్ కార్పస్ పిటిసన్‌ను దాఖలు చేశామని వెల్లడించారు. ఈ వారంలో దీనిపై విచారణ జరపాలని కోరామన్నారు. జమ్మూ-కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు మెహబూబా ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లాపై కఠినమైన ప్రజా భద్రత చట్టం (పీఎస్ఏ) కింద కేసులు నమోదయ్యాయి. గత ఏడాది ఆగస్టు 5న జమ్మూ-కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి రద్దు చేసినప్పటి నుంచి వీరిద్దరితో సహా అనేక మంది నేతలు గృహ నిర్బంధంలో ఉన్నారు. ఇటీవల అధికారులు వీరిపై పీఎస్ఏను ప్రయోగించారు.

చైనా పర్యాటకుడికి కరోనా వైరస్

పరీక్షల కోసం మధురై ఆస్పత్రికి తరలింపు

చెన్నై,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): రామేశ్వరంలో పర్యటిస్తున్న చైనా యువకుడిని స్థానిక ఆర్యోగశాఖ అధికారులు కరోనా పరీక్షల కోసం చెన్నైకి తరలించినట్లు తెలుస్తోంది. ఆ యువకుడికి మధురై లోని ఆసుపత్రిలో వైద్యపరీక్షలు కూడా జరిపారు. చైనాకు చెందిన షాంగ్ (28) అనే యువకుడు ఈ నెల 28న విమానంలో కొల్‌కత్తాకు వెళ్ళాడు. కొద్ది రోజులపాటు చుట్టుపక్కల ఉన్న పర్యాటక స్థలాలను సందర్శించాడు. ఆ తర్వాత రైలుల బయల్దేరి శనివారం ఉదయం రామేశ్వరం చేరుకున్నాడు. రామేశ్వరంలోని రామనాథ స్వామి ఆలయానికి దగ్గరగా ఉన్న ఓ లాడ్జిలో బసచేశాడు. ఆదివారం ఉదయం షాంగ్ రామేశ్వరంలోని ఆలయాలను సందర్శించాడు. ఆ తర్వాత లాడ్జీలో సేదతీరుతుండగా లాడ్జీ యజమానులు కరోనా వైరస్ భయంతో అతడిని గురించి ప్రభుత్వ ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆరోగ్యశాఖ అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకుని షాంగ్‌ను కలుసుకుని అతడి వివరాలను తెలుసు కున్నారు. ఆ యువకుడు చైనాకు చెందినవాడని నిర్ధారణ కావటంతో అతడిని ఆరోగ్యశాఖ అధికారులు మదురై ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్య పరీక్షలు జరిపారు. ఆ వైద్య పరీక్షలలో కరోనా సోకలేదని తెలిసింది.

అయినా జనసంచారం అధికంగా ఉన్న రామేశ్వరంలో షాంగ్ పర్యటిస్తే భక్తులు ఆందోళన చెందుతారని ఆరోగ్యశాఖ అధికారులు అతడికి తెలిపి చెన్నైలోని జనరల్ ఆసుపత్రికి వెళ్ళి పరీక్షలు చేయించుకోమని సలహా ఇచ్చారు. ఆ మేరకు ఆ చైనా యువకుడిని ఆరోగ్యశాఖ అధికారులు మదురై విమానాశ్రయంకు తీసుకెళ్ళి విమానంలో చెన్నైకి పంపారు. ఇదిలా ఉండగా, వారం రోజులకు ముందు చైనా నుంచి వచ్చిన నలుగురు తమిళ విద్యార్థులకు కరోనా సోకలేదని ఆరోగ్యశాఖ మంత్రి విజయ భాస్కర్ ప్రకటించారు. ఆ నలుగురిని స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రిలోని కరోనా ప్రత్యేక వార్డులో చేర్చి వైద్య నిపుణులు తగు పరీక్షలు జరిపారని ఆయన చెప్పారు. ఆ నలుగురి రక్త నమూనాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట వారికి కరోనా సోకలేదని నిర్ధారణ కావడంతో ముగ్గురు విద్యార్థులు శనివారం డిశ్చార్జ్ అయ్యారని, మరో విద్యార్థి త్వరలో డిశ్చార్జి అవుతాడని మంత్రి తెలిపారు.

రిజర్వేషన్లపై సుప్రీం తీర్పు

లోక్‌సభలో విపక్షాల ఆందోళన ..చర్చకు పట్టు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో రిజర్వేషన్లు ప్రాథమిక హక్కు కాదంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై లోక్‌సభలో ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. రిజర్వేషన్లను నీరుగార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ... దీనిపై వెంటనే చర్చ చేపట్టాలంటూ డిమాండ్ చేశాయి. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు సుప్రీం తీర్పును ప్రస్తావిస్తూ నిరసన తెలిపాయి. దీంతో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. ప్రభుత్వం తరపున సామాజిక న్యాయశాఖ మంత్రి సమాధానం చెబుతారని తెలిపారు. అంతవరకు సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ప్రతిపక్షాలను కోరారు. కాగా సుప్రీంకోర్టు తీర్పుపై కాంగ్రెస్, సీపీఎం, డీఎంకే, ఐయుఎంఎల్ సహా నాలుగు పార్టీలు ఇవాళ లోక్‌సభలో వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టాయి. రిజర్వేషన్లను ప్రభుత్వం నీరుగార్చరాదనీ.. అలాంటి ప్రయత్నాలు దేశంలోని వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం చేస్తాయని ప్రతిపక్షాలు పేర్కొన్నాయి.

ఈచ్‌వన్ .... ప్లాంట్ వన్ ట్రీ

సిఎం కెసిఆర్ జన్మదినాన భారీగా మొక్కలు నాటే కార్యక్రమం

పార్టీ నేతలకు పిలుపునిచ్చిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఈ నెల 17న ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని టిఆర్ఎస్ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటడడం ద్వారా హరితహారాన్ని పెంచాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కో మొక్క నాటుదాం అని టీఆర్ఎస్ పార్టీ నాయకులకు, సభ్యులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌కు హరితహారం అంటే ఎంత ఇష్టమో మనకు తెలుసు. సీఎం కేసీఆర్ పుట్టినరోజున ఈచ్ వన్ ప్లాంట్ వన్ నినాదంతో మొక్కలు నాటుదామని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ నెల 17న కేసీఆర్ 66వ వసంతంలోకి అడుగుపెట్టబోతున్నారని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు టిఆర్ఎస్ నేతలంతా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని మనకు అందించిన సీఎం కేసీఆర్‌కు పుట్టిన రోజు సందర్భంగా హరిత తెలంగాణను కానుకగా ఇద్దామని టీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ పుట్టినరోజున విరివిగా మొక్కలు నాటుదామని ఆయన ట్విట్టర్ ద్వారా పిలుపునిచ్చారు. ఇదిలావుంటే గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా సూరారం లోని టెక్ మహీంద్రా కళాశాల ఆవరణంలో ప్రముఖ సినీ నటి కీర్తి సురేష్ మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా నేను మొక్కలు నాటిన నాలాగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. కాలుష్యం పెరుగుతున్న ఈ సమయంలో ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన్నీ చెట్లను పెంచాలి అని కొరారూ. ఈ కార్యక్రమంలో సినిమా నటుడు కాదంబరి కిరణ్ , గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కొ ఫౌండర్ రాఘవ, ప్రతినిధి కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

అక్బరుద్దీన్ వినతి వెనక డ్రామా

హిందూ వ్యతిరేక ముద్ర తొలగించుకునే యత్నం

మండిపడ్డ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): హిందు దేవాలయాల అభివృద్ధికి నిధులడిగే హక్కు అక్బరుద్దీన్ ఓవైసీకి లేదని బీజేపీ నేత,గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ పేర్కొన్నారు. గతంలో హిందువులు, గోవులపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాకనే.. దేవాలయాల అభివృద్ధి గురించి అక్బర్ మాట్లాడాలన్నారు. పాతబస్తీలోని కాళిమాత ఆలయాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో తమకు తెలుసని రాజాసింగ్ పేర్కొన్నారు. ఇకపోతే అక్బరుద్దీన్ వినతి పత్రం ఓ ముసుగని ఆయన వమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళికలో భాగంగానే ప్రగతిభవన్‌కు అక్బర్ వెళ్లారని ఆరోపించారు. తనపై ఉన్న హిందు వ్యతిరేక మచ్చను తొలగించుకోవటానికి అక్బర్ ప్రయత్నిస్తున్నారని రాజాసింగ్ తెలిపారు. కేసీఆర్ ఎంఐఎంకు కాకుండా.. రాష్ట్రానికి సీఎంగా వ్యవహరించాలన్నారు. నియోజకవర్గ సమస్యలు చెప్పుకోవటానికి సీఎం సమయం ఇవ్వటం లేదని విమర్శించారు. ఎంఐఎం నాయకులకు మాత్రం అడగకుండానే సమయం ఇస్తున్నారన్నారు. తనకు అపాయింట్‌మెంట్ కావాలన్నా దొరకడం లేదన్నారు.

కరోనాపై తప్పుడు ప్రచారం

గాంధీ డాక్టర్‌పై ప్రభుత్వం వేటు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ఇద్దరికి కరోనా పాజిటివ్ గా బ్లడ్ శాంపిల్ రిపోర్టు వచ్చిందని మీడియాకు చెప్పిన గాంధీ హాస్పిటల్ డాక్టర్ పై వేటు పడింది. రాష్ట్రానికి కరోనా వైరస్ వచ్చిందన్న వార్త వైరల్ కాగా, దీనిపై కేసీఆర్ ప్రభుత్వం మండిపడింది. తప్పుడు సమాచారాన్ని అందించారన్న కారణంతో ఆ డాక్టర్‌ను తక్షణం విధుల నుంచి తొలగించాలని వైద్య ఆరోగ్య శాఖ సిఫార్సు చేసింది. కరోనా లక్షణాల్లో ప్రధానమైన జలుబు, దగ్గు, జ్వరంతో ఆసుపత్రికి వస్తున్న వారే తప్ప, ఇంతవరకూ ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ స్పష్టం చేసారు. అయితే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా మీడియాతో మాట్లాడటంతో పాటు, కరోనాపై ప్రజల్లో ఆందోళన పెంచినందుకు ఆ డాక్టర్‌ను విధుల నుంచి తొలగించి, వైద్య శాఖకు నరెండర్ చేశామని వెల్లడించారు. ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఐసొలేషన్ వార్డులో చేరిన కొందరిని డిశ్చార్జ్ చేశామని, మరో ఆరుగురి రక్త పరీక్షల నివేదికలు మాత్రం రావాల్సివుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతవరకూ రాష్ట్రంలో ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదని వివరించారు. ఇకపోతే వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ కూడా పదేపదే ఆందోళనలకు గురికావద్దని హెచ్చరిస్తూనే ఉన్నారు.

పర్యాటకులకు కరోనా కలవరం

ముందస్తు బుకింగ్ చేసుకున్న వారి ప్రయాణాలు రద్దు

డబ్బులు ఇచ్చేందుకు ఏజెన్సీల తిరకాసు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): పర్యాటకుల పాలిట కరోనా వైరస్ శాపంగా మారింది. ముందస్తు బుకింగ్ చేసుకున్న పర్యాటకులకు ఇప్పుడు డబ్బులు ముట్ట చెప్పేందుకు ఏజెన్సీలు నిరాకరిస్తున్నాయి. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు, వ్యాపారులు.. స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి విదేశాల్లో విహరించేందుకు ముందస్తు ప్రణాళిక వేసుకుంటుంటారు.

3-4 నెలలు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుంటే తక్కువ ధరకు వస్తాయనే ఉద్దేశంతో పేరొందిన ట్రావెల్ ఏజెన్సీల ద్వారా టూర్ ప్యాకేజీలు బుక్ చేసుకుంటారు. ఇలా మూడు-నాలుగు నెలల క్రితమే చైనా టూర్ కోసం రూ.లక్ష నుంచి 1.50 లక్షల దాకా ఖర్చుపెట్టి ప్యాకేజీలు బుక్ చేసుకున్నవారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కరోనా వైరస్ ప్రభావంతో చైనాకు విమానాలన్నీ రద్దయ్యాయి. ప్యాకేజీ నిమిత్తం కట్టిన డబ్బులు ఇచ్చేయాలంటూ ట్రావెల్ ఏజెన్సీల వద్దకు వెళ్తే.. ఏర్పాట్ల కోసం డబ్బు ఖర్చు పెట్టేశామని చేతులెత్తేస్తున్నారు. తమకూ ఇదే విధమైన చేదు అనుభవం ఎదురైందని బీజింగ్ పర్యటనకు ప్యాకేజీ బుక్ చేసుకున్న హైదరాబాద్‌కు ఉద్యోగులు వాపోయారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇలా ఫిబ్రవరి 2-15 తేదీల మధ్య చైనాకు వెళ్లేందుకు ప్యాకేజీలను బుకింగ్ చేసుకున్నవారి సంఖ్య 340 దాకా ఉంది. చైనా పర్యటనకు భారత్ నుంచి ఏటా 60 వేల మంది వెళ్తుంటారని అంచనా. వారిలో 28వేల మంది తెలుగు రాష్ట్రాల నుంచే వెళ్తారని సమాచారం. అందునా హైదరాబాద్ నుంచి 10వేల మంది వెళ్తుండటం గమనార్హం.

ప్రతికూల వాతావరణంతో పెరిగిన చలి

చిరుజల్లులతో ప్రజల వణుకు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): మారిన వాతావరణ పరిస్థితులు, అకాల వర్షంతో తెలుగు రాష్ట్రాలను చలి చంపేస్తోంది. రెండు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో అక్కడక్కడ వర్షాలు పడుతున్నాయి. వర్షాలకు తోడు వాతావరణ పూర్తిగా మారిపోయింది. తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా ఛత్తీస్‌గఢ్ వరకూ ఉపరితల ద్రోణి ఆవరించి ఉందని అంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. ఇది కాక మరో ద్రోణి తెలంగాణ మీదుగా ఆవరించి ఉంది. ఈ రెండింటి ప్రభావంతో తెలంగాణలో ఎక్కువగా చలి ఉంటోంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు పడుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. చలికాలం చివర దశకు వచ్చినా.. విపరీతమైన చలి.. జనాన్ని ఇళ్ల బయటకు రావాలంటేనే భయపడేలా చేస్తోంది. శీతకాలం చలికి.. ఇప్పటి చలికి తేడా ఉందని అంటున్నారు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు. శీతాకాలంలో మంచు కురవడం వల్ల చలి ఏర్పడుతుంది. కానీ ప్రస్తుతం ఆగ్నేయ దిశ నుంచి తేమ గాలులు వీస్తుండడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గి చల్ల గాలులు వీస్తున్నాయని వారు చెబుతున్నారు. ఈ గాలులతో జాగ్రత్తగా ఉండాలని, అందులోనూ ప్రస్తుతం కరోనా వైరస్ వ్యాప్తి చెందుతోన్న దృష్ట్యా ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని అధికారులు పేర్కొంటున్నారు. కాగా.. తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం జిల్లాల్లో జోరుగా వర్షం కురిసింది. ఈ అకాల వర్షానికి అన్నదాతలు నష్టపోతున్నారు. ముఖ్యంగా మిర్చి, పత్తి, వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వేల ఎకరాల్లోని పంట తడిసి ము÷దదైంది. అమ్ముకునే సమయానికి.. వర్షం వల్ల పంట నీట మునగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

'కియా' తరలింపు కథనంపై కట్టుబడి ఉన్నాం

వెల్లడించిన రాయిటర్స్

సంస్థ వెబ్‌సైట్‌లో తాజా సమాచారం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): కియా కార్ల తయారీ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్ నుంచి తమిళనాడుకు తరలించడానికి ఆ సంస్థ ప్రతినిధులు తమిళనాడు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు ఈ నెల 6వ తేదీన ప్రచురించిన వార్తకు కట్టుబడి ఉన్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఆ వార్త వెలువడిన వెంటనే అలాంటి ప్రతిపాదనేదీ లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కియా సంస్థ ప్రతినిధులు బహిరంగ ప్రకటన చేసినప్పటికీ రాయిటర్స్ మాత్రం ఇప్పటివరకూ తమ వార్తకు కట్టుబడే ఉన్నట్లు స్పష్టం చేసింది. అందులో భాగంగా '1.1 బిలియన్ ప్లాంట్‌ను ఆంధ్రప్రదేశ్ బయటకు తరలించడానికి కియా చర్చలు జరుపుతోంది' అన్న వార్తను తన ట్విటర్ హ్యాండిల్‌లో మరోసారి పోస్ట్ చేసింది. దాంతోపాటు ఆ వార్తకు సంబంధించిన తాజా అప్‌డేట్‌ను తన వెబ్‌సైట్‌లో పోస్ట్ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన ఈ కథనానికి సంబంధించిన ఓ అసంబద్ధ ట్వీట్ (ఇన్‌కరెక్ట్)ను తొలగిస్తున్నట్టు మధ్యాహ్నం 1.26 గంటలకు ట్విట్టర్‌లో పోస్ట్ చేయడం కొంత అయోమయానికి గురిచేసింది. అందులో వాడిన పదప్రయోగం కొంత అస్పష్టంగా ఉండటంతో కొందరు నాయకులు ఆ సంస్థ ఇచ్చిన వార్త తప్పని తెలుసుకొందనీ.. అందుకే దాన్ని డిలీట్ చేసినట్టు చెప్పుకొందనీ ప్రచారం మొదలుపెట్టారు. అయితే వాస్తవం అందుకు భిన్నంగా ఉంది. నిజానికి ఈ నెల 6 నుంచి 8వ తేదీల మధ్య ఆ సంస్థ నుంచి మూడు ట్వీట్లు వచ్చాయి. 6వ తేదీ ఉదయం 7 గంటలకు చేసిన తొలి ట్వీట్‌లో కియా బయటికెళ్లిపోవడానికి చర్చలు జరుపుతున్నట్లు ప్రకటించారు. అదే రోజు రాత్రి 8.06 గంటలకు పోస్ట్ చేసిన మరో ట్వీట్‌లో పొరపాటున ఆంధ్రప్రదేశ్ నుంచి బయటకు పోతోందని చెప్పడానికి బదులు ఆంధ్రప్రదేశ్‌కు పోతోందని పేర్కొన్నారు. ఈ తప్పును గ్రహించిన ఆ సంస్థ 8వ తేదీ మధ్యాహ్నం 1.26 గంటల ప్రాంతంలో ఆ తప్పు ట్వీట్‌ను డిలీట్ చేస్తున్నట్లు పేర్కొంది. కియా ఆంధ్రప్రదేశ్ బయటకు వెళ్లడానికి చర్చలు జరుపుతోంది.. ఆంధ్రప్రదేశ్‌లోకి రావడానికి కాదని అందులో స్పష్టత ఇచ్చింది. తమ ట్వీట్‌లో జరిగిన పొరపాటును గ్రహించి దాన్ని మాత్రమే తొలగించామని, కియా తరలింపుపై ఇచ్చిన కథనానికి తాము ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని రాయిటర్స్ సంస్థ ప్రతినిధులు స్పష్టం చేశారు.

కాలిన గాయాలతో మహిళా లెక్చరర్ మృతి

ముంబయి ఫిబ్రవరి10: ఓ మహిళా లెక్చరర్‌ను వేధింపులకు గురి చేస్తూ.. ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. బాధిత లెక్చరర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం కన్నుమూసింది. వివరాల్లోకి వెళ్తే.. వార్ధా జిల్లాకు చెందిన అంకిత(25) అనే యువతి ఓ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు. అంకితకు రెండేళ్ల క్రితం నాగ్‌రాలే(27) అనే యువకుడు పరిచయం అయ్యాడు. అయితే కొంతకాలం నుంచి ఆమెను ప్రేమ పేరుతో వేధిస్తూ.. అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. దీంతో ఆ వ్యక్తిని అంకిత దూరం పెట్టింది. ఈ క్రమంలో ఆమెపై పగ పెంచుకున్న యువకుడు.. ఫిబ్రవరి 3వ తేదీన పెట్రోల్ పోసి నిప్పంటించాడు. బాధితురాలిని చికిత్స నిమిత్తం నాగ్‌పూర్‌లోని ఆరెంజ్ సిటీ ఆస్పత్రికి తరలించారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న యువతి సోమవారం ఉదయం 6:55 గంటలకు తుదిశ్వాస విడిచింది. అంకిత మృతితో ఆమె నివాసంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫిబ్రవరి 3వ తేదీనే నిందితుడు నాగ్‌రాలేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గత గురువారం వార్ధా జిల్లా విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు.

పోచారంనకు పలువురు జన్మదిన శుభాకంక్షలు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): తెలంగాణ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయనకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తో పాటు టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, పలువురు రాజకీయ, ఇతర రంగాల ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సభాపతి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, శాసనసభ కార్యదర్శి డా. వి. నరసింహాచార్యులు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్ ఆయురారోగ్యాలతో జీవించాలని కేటీఆర్ ట్విటర్లో పేర్కొన్నారు.

తగ్గిన పెట్రో ధరలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): పెట్రో ఉత్పత్తుల ధరలు దిగివచ్చాయి. గత నెల 12వ తేదీ నుంచి ధరలు తగ్గడం ప్రారంభం కాగా, ఫిబ్రవరి నెలలోనే లీటరు పెట్రోలుపై 82 పైసలు, డీజిల్ పై 85 పైసల మేరకు ధర తగ్గింది. తాజాగా పెట్రోలుపై 24 పైసలు, డీజిల్ పై 27 పైసల మేరకు ధర తగ్గించినట్టు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు వెల్లడించాయి.

తాజా ధరలను పరిశీలిస్తే, న్యూఢిల్లీలో లీటరు పెట్రోల్ రూ. 72.45, డీజిల్ ధర రూ.65.43గా ఉండగా, ముంబయిలో పెట్రోల్ రూ. 78.11, డీజిల్ రూ. 68.57గా ఉంది. ఇక విజయవాడలో లీటరు పెట్రోల్ ధర రూ. 76.63, డీజిల్ ధర రూ.70.91గాను, హైదరాబాద్‌లో పెట్రోల్ రూ. 77.08, డీజిల్ ధర రూ.71.35గా ఉంది.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టానికి మద్దతు

దానికి రాజ్యాంగ మద్దతు ఉందన్న సుప్రీం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టానికి సర్వోన్నత న్యాయస్థానం మద్దతు పలికింది. ఈ చట్టానికి రాజ్యాంగబద్ధత ఉందని స్పష్టం చేసింది. ఎస్సీ ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు నమోదు చేసే ముందు ప్రాథమిక దర్యాప్తు తప్పనిసరి కాదని సుప్రీంకోర్టు సోమవారం తేల్చిచెప్పింది. ఎఫ్ఐఆర్ నమోదుకు సీనియర్ పోలీస్ అధికారి అనుమతి అవసరం లేదని, ముందస్తు బెయిల్‌కు అవకాశం కల్పించకూడదని ఈ చట్టానికి సవరణ చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక పరిస్థితుల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారం ఉండేటా చట్ట సవరణలో వెసులుబాటు కల్పించారు. ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయరాదంటూ దేశవ్యాప్తంగా నిరసన వెల్లవెత్తడంతో ఆ చట్టానికి కోరలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం సవరణలు ప్రతిపాది ంచింది. ఇకపోతే శబరిమల వివాదంపై తొమ్మిది మంది సభ్యులతో కూడిన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఒకరి మతం, విశ్వాసాల విషయంలో మరొక మతస్తులు ఫిర్యాదు చేయవచ్చా అనే అంశం సహా పలు కోణాల్లో విచారణను సర్వోన్నత న్యాయస్థానం చేపట్టనుంది. ఈ వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించేలా సుప్రీంకోర్టు రోజువారీ విచారణ జరిపించనుంది. ఈ విచారణలో పిటిషనర్లకు ఏడు రోజులు, ప్రతివాదులకు ఏడు రోజుల పాటు సుప్రీంకోర్టు సమయాన్ని కేటాయించింది.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట సవరణకు మద్దతు

చట్టాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు

ప్రాథమిక విచారణలో ముందస్తు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక సవరణ చట్టం-2018 చట్టబద్ధతను సుప్రీంకోర్టు సమర్థించింది. ప్రాథమిక విచారణలో ఆరోపణ నిరూపణ కాని పక్షంలోనే ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందు ప్రాథమిక విచారణ అవసరం లేదని జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం వెల్లడించింది. సీనియర్ పోలీసు ఉన్నతాధికారుల అనుమతి కూడా అవసరం లేదని తేల్చింది. మరోవైపు ధర్మాసనంలోని మరో న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర భట్ మాట్లాడుతూ.. ఒకవేళ ప్రాథమిక విచారణలో ఆరోపణ నిరూపణ కాని నేపథ్యంలో ఎఫ్ఐఆర్ కొట్టివేసే అవకాశం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం దుర్వినియోగం అవుతుందన్న ఆరోపణల నేపథ్యంలో సుప్రీంకోర్టు పలు నిబంధనల్ని సడలిస్తూ 2018మార్చి 20న తీర్పు వెలువరించింది. దీంతో చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం జరుగుతోందంటూ దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తీర్పుపై సమీక్ష కోరుతూ కేంద్రం సుప్రీంను ఆశ్రయించింది. దీంతో దీనిపై విచారణ చేపట్టిన కోర్టు మార్చి 20 నాటి మార్గదర్శకాలని నిలుపుదల చేస్తూ అక్టోబరు 1, 2019న తీర్పు వెలువరించింది. మరోవైపు మార్చి 20 నాటి సుప్రీం మార్గదర్శకాలను నీరుగారుస్తూ కేంద్రం చట్టానికి సవరణలు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ పలువురు సుప్రీంను ఆశ్రయించారు. కేంద్ర సవరణలు పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వపు హక్కులకు విరుద్ధంగా ఉన్నాయని పిటిషనర్ పృథ్వీరాజ్ చౌహాన్ వాదించారు. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ.. ఎస్టీ, ఎస్టీలపై వివక్ష ఇంకా కొనసాగుతోందని.. ఈ నేపథ్యంలో కఠిన నిబంధనల్ని సడలించలేమని స్పష్టం చేసింది.

ఘనంగా మన్యంకొండ స్వామి బ్రహ్మోత్సవాలు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి10 (ఆర్ఎన్ఎ): తెలంగాణ తిరువతిగా పేరుగాంచిన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఇవాళ తెల్లవారుజామున ఘనంగా ప్రారంభమయ్యాయి. రంగురంగుల పూలతో, నూతన వస్త్రాలతో స్వామివారిని అలంకరించి, పురవీధుల్లో ఊరేగించారు. స్వామివారి రథోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని, పరవశించిపోయారు. రథోత్సవంలో తెలంగాణ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మిగితా భక్తులతో సహా స్వామివారి పల్లకిని మ

'వాణిజ్య సమీకృతి'

మొదట కేవలం 'వాణిజ్య సమాఖ్య'గా అవతరించిన పశ్చిమ ఐరోపా దేశాలు 'రాజకీయ దౌత్య సమైక్య వ్యవస్థ'గా పరిణతి చెందడం దాదాపు డెబ్బయి ఏళ్ల చరిత్ర. 1950 దశకంలో ఈ 'సమీకృతి' ప్రస్ఫుటించిన నాటికి తూర్పు ఐరోపా దేశాలలో 'ఏకపక్ష కమ్యూనిస్టు నియంతృత్వ వ్యవస్థలు' ఏర్పడి ఉన్నాయి. అందువల్ల 'బహుళపక్ష ప్రజాస్వామ్య' వ్యవస్థలున్న పశ్చిమ ఐరోపా దేశాలకు మాత్రమే 'ఐరోపా ఆర్థిక కూటమి'– యూరోపియన్ ఎకనామిక్ కోఆపరేషన్– ఇఇసి– పరిమితమై ఉండేది. 'ఇఇసి' ఆర్థిక వాణిజ్యాలకు పరిమితంకాక 'రాజకీయ దౌత్యకూటమి'గా 'ఐరోపా సమాఖ్య'గా ఏర్పడింది. 'ఐరోపా సమాఖ్య'కు పార్లమెంటు, ఐరోపా పతాకం, ఐరోపా గీతం, సచివాలయం, రాజధాని, సమీకృత 'ద్రవ్య రూపం'– యూనిఫార్మ్ కరెన్సీ– యూరో– ఏర్పడడం తరువాతి చరిత్ర... ఐరోపా దేశాల మధ్య రాజకీయ సార్వభౌమపు సరిహద్దులు చెఱగిపోయాయన్నది జరిగిన ప్రచారం. 1989వ, 1991వ సంవత్సరాల మధ్య తూర్పు ఐరోపా దేశాలలోను, సోవియట్ రష్యాలోను 'ఏకపక్ష కమ్యూనిస్టు నియంతృత్వ' వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. ఆయా దేశాలలో 'బహుళపక్ష ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థ'లు వికసించాయి. ఫలితంగా తూర్పు ఐరోపా దేశాలు కూడ 'ఐరోపా సమాఖ్య'లో సభ్య దేశాలయ్యాయి! ఐరోపా దేశాల మధ్య భౌతికమైన సరిహద్దులు అంతరించిపోయాయి. ఒక దేశంనుంచి మరో దేశానికి 'ప్రయాణ అనుమతి పత్రాలు'– 'వీసా'లు– అవసరంలేని రాకపోకలు మొదలయ్యాయి!! ఇరవై తొమ్మిది ఐరోపా దేశాలు 'సమాఖ్య'లో భాగస్వాములయ్యాయి. బ్రిటన్ నిష్క్రమణతో ఈ సంఖ్య ఇరవై ఎనిమిదికి దిగజారింది.

ఇలా 'ఐరోపా సమాఖ్య'లో భాగస్వామ్యం ఏర్పడిన తమ దేశపు 'సరిహద్దుల' ప్రాధాన్యం చెఱగిపోయిందని బ్రిటన్ ప్రధానమంత్రి ఇప్పుడు వాపోతున్నాడు. 'ఐరోపా సమాఖ్య'లో భాగస్వామ్యంవల్ల తమ రాజకీయ సార్వభౌమ అధికారం కూడ నశించిపోయినట్టు 'బోరిస్ జాన్సన్' ఇప్పుడు

నేటినిజం
మంగళవారం 11-2-2020

కనిపెట్టాడు, 'సమాఖ్య'నుంచి నిష్క్రమించిన తరువాత కనిపెట్టాడు. 'నిష్క్రమణ'తరువాత తమ దేశపు సరిహద్దులను భద్రపరచుకొంటామని, అక్రమ ప్రవేశకుల– ఇల్లీగల్ ఇమ్మిగ్రెంట్స్–ను నిరోధిస్తామని బోరిస్ జాన్సన్ కఠోరప్రతిజ్ఞలు చేస్తున్నాడు! శతాబ్దులపాటు వివిధ దేశాల ఆర్థిక, వాణిజ్య, రాజకీయ, సాంస్కృతిక, జాతీయ సార్వభౌమ అధికారాలను భగ్నంచేసి అంతర్జాతీయ దురాక్రమణ శక్తులలో అగ్రస్థానం వహించిన 'బ్రిటన్'ఇలా తన సార్వభౌమ అధికారం దశాబ్దుల తరబడి భగ్నమైపోయిందని ఇలా బహిరంగ 'రోదన'కు పాల్పడడం అభద్రతా భావానికి నిదర్శనం. ఇరవయ్యవ శతాబ్ది ఆరంభం నాటివరకు 'అంతర్జాతీయ' సామ్రాజ్యానికి ఆధిపత్యం వహించిన బ్రిటన్‌కు ఇలా తమ జాతీయ భౌగోళిక సమైక్యం పట్ల 'అభద్రతాభావం' ఏర్పడడం సహజ పరిణామక్రమం. ఇతర జాతులను దోచుకున్న జాతులు ఎప్పుడో అప్పుడు పతనం కావడం సంభవం... "విధాత అక్కటా! ఎవ్వరినెట్లు చేయదు?"అన్న మహాకవి వాక్యం బ్రిటన్ పట్ల ఇలా నిజమైంది. ఈ అభద్రతాభావం బ్రిటన్‌కు ఇరవై ఏళ్లుగా ఏర్పడి ఉంది. అందువల్లనే బ్రిటన్ ఐరోపా 'సమష్టి ద్రవ్య వినిమయ' యూనిఫైడ్ మానిటరీ వ్యవస్థలో చేరలేదు. వివిధ ఐరోపా దేశాలు తమ తరతరాల 'వినిమయ మాధ్యమాల'కరెన్సీ'ను విడనాడి 'యూరో'ను ద్రవ్య వినిమయ మాధ్యమంగా స్వీకరించాయి. బ్రిటన్ ఇలా స్వీకరించలేదు, తమ 'పౌండ్ స్టెర్లింగ్'ను వదలుకోలేదు. 'స్కాట్‌లాండ్' బ్రిటన్‌నుంచి దాదాపు విడిపోయే ప్రమాదం ఏర్పడడం 'బ్రిగ్జిట్'కు సమాంతర విపరిణామం! బ్రిటన్‌లో జాతీయ అస్తిత్వ పరిరక్షణ పట్ల ధ్యాస పెరగడానికి ఇది కూడ ఒక ప్రధాన కారణం! ఫలితంగా తమ జాతీయ అస్తిత్వాన్ని ఐరోపా అస్తిత్వం దిగమింగివేస్తున్న భయం ప్రబలింది. 2016 జూన్ 23వ తేదీన 'ఐరోపా సమాఖ్య'నుంచి వైదొలగాలని బ్రిటన్ మత ప్రదాతలు– వోటర్‌లు–నిర్ధారించారు. వెంటనే ప్రారంభమైన 'నిష్క్రమణ ప్రక్రియ' పూర్తికావడానికి మూడున్నర సంవత్సరాలు పట్టింది, గత జనవరి 31న 'నిష్క్రమణ' ప్రక్రియ పూర్తయింది!! వాణిజ్య ప్రపంచీకరణ– గ్లోబలైజేషన్– పేరుతో 'కృత్రిమ అంతర్జాతీయ ఏకత్వాన్ని'సాధించాలన్న యత్నానికి ఇలా 'ఐరోపా సమాఖ్య'నుంచి బ్రిటన్ నిష్క్రమించడం ఎదురుదెబ్బ! ఐరోపా 'వాణిజ్య సమీకృతి'కి విస్తృతి 'ప్రపంచీకరణ'!

ఉమ్మడి జిల్లాలో ఆగని లింగ నిర్ధారణ టెస్ట్‌లు

ఆడపిల్లలను పురిట్లోనే హత్య చేస్తున్న గిరిజనులు

స్కానింగ్ టెస్ట్ సెంటర్లపై కొరడా ఝుళిపిస్తున్న పోలీసులు

నల్లగొండ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): లింగనిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్లపై జిల్లా పోలీస్ అధికారులు నిఘా పెట్టారు. లింగ నిర్ధారణ చేసే ప్రీ కాన్సెప్షనల్ ప్రీనాటల్ డయోగ్నస్టిక్ టెస్ట్(పీసీ పీఎన్‌డీటీ)ను నిషేధిస్తూ ప్రభుత్వం 1994లో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చినా అమలులో పూర్తిగా విఫలమైంది. ఈ చట్టం ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ఆడ శిశువు అని చెప్పినా... తెలుసుకునేందుకు ప్రయత్నించినా నేరంగా పరిగణిస్తారు. చట్టం అమలులోకి వచ్చి 18 ఏళ్లు గడచినా నేటికి గుట్టుచప్పుడు కాకుండా పరీక్షలు చేస్తూ భ్రూణహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం వెలుగుజూస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా 200కు పైగా డయాగ్నస్టిక్ సెంటర్లు కొనసాగుతున్నట్లు అంచనా. డబ్బులకు ఆశపడి స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్టాలను ఉల్లంఘిస్తూ అబార్షన్లను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో జిల్లా ఎస్పీ రంగనాథ్ స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక నిఘా పెట్టారు. పోలీస్, ఇంటలిజెన్స్‌ల ద్వారా సమాచారాన్ని సేకరించి సంబంధిత స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై కొరడా ఝుళిపిస్తున్నారు. దేశ జనాభాలో స్త్రీల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతోంది. తాజా జనాభా లెక్కల ప్రకారం ప్రతీ వెయ్యి మంది పురుషులకు 963 మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు. దీనికి కారణం పిండదశలోనే ప్రత్యేక టెస్ట్‌ల ద్వారా శిశు లింగ నిర్ధారణ చేసుకుని ఆడపిల్లయితే... అబార్షన్ చేయించే స్తున్నారు. ప్రధానంగా ఉమ్మడి జిల్లాలో అంబాడా తెగల్లో ఎక్కువగా ఆడపిల్లలను వదిలించుకునే ఆచారం ఉంది. గిరిజన తండాల్లో ఆడపిల్లలపై ఉన్న వివక్షత కారణంగా పురిట్లోనే ఆడపిల్లలను చంపేస్తున్నారు. లేదంటే అమ్ముకుంటున్నారు. నిరక్షరాస్యత, సరైన అవగాహనలేక గిరిజనులు ఈ చర్యలకు పూనుకుంటున్నారు. అయితే అన్నిరకాలుగా అభివృద్ధి సాధిస్తున్న ప్రాంతాల్లో, అక్షరాస్యులు సైతం ఇలాంటి చర్యలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. దీంతో సమాజంలో ఆడబిడ్డకు ఆదరణ కరువవుతోంది. మగ బిడ్డపై ఉన్న మోజు... ఆడ పిల్లలను సాకడం కష్టమన్న భావన నేపథ్యంలో వారిపై మమకారం సన్నగిల్లుతోంది. ప్రభుత్వం ఆడపిల్లల రక్షణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నా.. క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. పేదరికం కారణంగా కన్నపేగునే కాదనుకుంటున్న ఉదంతాలు నేటికీ జిల్లాలోని చందంపేట వంటి ప్రాంతాల్లో వెలుగు చూస్తూనే ఉన్నాయి. పట్టణాల్లో సైతం ఆడపిల్లలపై కన్నవాళ్ల ఆదరణ తగ్గుతూ వస్తుండటం విస్మయం గొలుపుతోంది. దీంతో జనాభా పరంగా మగ, ఆడ మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ సమస్యకు మూలాలను వెతికి పరిష్కరించే పనిలో జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నమైంది. వెనుకబడ్డ చందంపేట మండలం వంటి ప్రాంతాల్లో భ్రూణహత్యలు ఎక్కువగా జరుగుతుండగా...పట్టణ ప్రాంతాల్లోనూ స్కానింగ్ సెంటర్ల పుణ్యమా అని ఆ అనాగరిక సంస్కృతి పట్టణాలకూ పాకింది. అత్యాధునిక స్కానింగ్ పరిజ్ఞానంతో ఆడపిల్ల అని నిర్ధారించుకొని గర్భస్థ శిశువును ఛిదిమేస్తున్నారు. భ్రూణహత్యల పరంపర నేపథ్యంలో జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తి గణనీయంగా తగ్గుతోంది. జిల్లాలో ప్రతీ వెయ్యిమంది పురుషులకు 921 మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు. తాజా జనాభా లెక్కల ప్రకారం... 0–6 వయస్సు మధ్య ఉన్న లెక్కలను పరిశీలిస్తే... రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో అతి తక్కువగా బాలికలు ఉన్నారు. ఆతర్వాత స్థానంలో కడప జిల్లా ఉండగా, నల్గొండ జిల్లా మూడో స్థానంలో ఉంది. చందంపేట మండలంలో ప్రతీ వెయ్యిమందికి 834 మంది బాలికలు, సంస్థాన్ నారాయణపూర్ మండలంలో 832 మంది, మునుగోడులో 842, పెద్దవూరలో 850, త్రిపురారంలో 853, మర్రిగూడలో 863, భూదాన్ పోచంపల్లిలో 867, చిట్యాలలో 883, ఆత్మకూరులో 892, చండూరులో 894 మంది మాత్రమే బాలికలు ఉన్నారు. బాలికల రక్షణ కోసం ఉన్న చట్టాలు, శిక్షల గురించి అవగాహన కల్పిస్తున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో కళాజాత ప్రదర్శనలు కూడా నిర్వహించారు. వీటితోపాటు వీడియో, ఆడియో కార్యక్రమాల ద్వారా ఆడపిల్లలపై జరుగుతున్న వివక్షతలను, తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తున్నారు.

బొగ్గు ఉత్పత్తి సాధనలో సింగరేణి

గని కార్మికులకు ప్రత్యేక ఇన్సెంటివ్‌లు

కరీంనగర్,ఫిబ్రవరి10(నేటినిజం ప్రతినిధి): వార్షిక ఉత్పత్తి లక్ష్య సాధనకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక ఇన్సెంటివ్ స్కీం అమలు చేస్తోంది. అధిక బొగ్గు ఉత్పత్తి సాధించిన గని కార్మికులకు ప్రోత్సాహకాలు అందిస్తోంది. 2019 డిసెంబర్ నుంచి, 2020 మార్చి వరకు ఈ స్కీంను వర్తింపజేస్తోంది. యాజమాన్యం ఆర్థికంగా ప్రోత్సహించడంతో కార్మికులు కూడా అధిక బొగ్గు ఉత్పత్తికి కృషి చేసే అవకాశం ఉంది.

సింగరేణి సంస్థ వార్షిక బొగ్గు ఉత్పత్తి దృష్టి పెట్టింది. 2019–20 ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నులలక్ష్యం నిర్దేశిరచుకోగా.. జనవరి 28వ తేదీ నాటికి 52 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో 63 రోజుల్లో ముగియనుంది. ఈ కాలంలో 18 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాల్సి ఉంది. ప్రస్తుతం సగటున రోజూ 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తోంది. నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలంటే రోజుకు 2.85 లక్షల టన్నులు సాధించాలి. అంటే ప్రస్తుతం కంటే రోజుకు 0.65 లక్షల టన్నుల బొగ్గును అదనంగా ఉత్పత్తి చేయాలి. ఈయేడాది వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి నష్టం జరిగింది. మున్సిపల్ ఎన్నికలు కార్మికుల హాజరుశాతంపై ప్రభావం చూపాయి. మరో వారం రోజుల్లో జరగబోయే మేడారం జాతర కూడా ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో బొగ్గు ఉత్పత్తి తగ్గకుండా యాజమాన్యం దృష్టి కేంద్రీకరించింది. ఈ క్రమంలో సంస్థ వ్యాప్తంగా 28 భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ గనుల్లో రోజూవారీ ఉత్పత్తిని ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. భూగర్భ గనుల కన్నా ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల్లో బొగ్గు ఎక్కువగా సాధించేందుకు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం నిర్దేశిత లక్ష్యంలో 74.2 శాతం సాధించింది. సంస్థ వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో ఒక్కటీ కూడా నూరుశాతం ఉత్పత్తి సాధించ లేదు. అడ్యాల్ర ప్రాజెక్టు ఏరియా 92శాతం, ఇల్లెందు 86, మణుగూరు 83 శాతంలో ముందుకు సాగుతున్నాయి. 50శాతం ఉత్పత్తి మాత్రమే సాధించి ఆర్జీ1 ఏరియా చివరిస్థానంలో ఉంది.

నేటినుంచి టెన్త్ ప్రీఫైనల్స్

భద్రాద్రికొత్తగూడెం,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): మార్చిలో జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ముందు విద్యార్థులో పరీక్షలంటే భయం పోవడానికి, వారి ప్రజ్ఞను అంచనా వేయడానికి జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రీ ఫైనల్ పరీక్షలు 11వ తేదీ మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సరోజినీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. 11వ తేదీన తెలుగు పేపర్ 1, 12వ తేదీన తెలుగు పేపరు 2, 13వ తేదీన హిందీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందన్నారు. 17వ వతేదీన గణితం పేపర్ 1, 18న గణితం పేపర్ 2, 19న సైన్స్ పేపర్ 1 పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. 20న సైన్స్ పేపర్ 2, 24న సోషల్ పేపర్ 1, 25న సోషల్ పేపర్ 2, 26న ఇంగ్లీ పేపర్ 1, 27న ఇంగ్లీష్ పేపర్ 2 పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఈవో పేర్కొన్నారు.

రెండేళ్లపాటు జ్ఞాపకాలు పదిలం

హైదరాబాద్, ఫిబ్రవరి 10:.రెండేళ్లకోసారి వనం నుంచి జనంలోకి వచ్చే వనదేవతలు భక్తకోటి మొక్కులకు సంతృప్తి చెందారు. మళ్లీ రెండేళ్ల పాటు జ్ఞాపకాలను పదిలపర్చుకున్న ప్రజలకు ఊళ్లకు చేరుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛ నీయ ఘటనలకు తావు లేకుండా జరిగిన జాతరగా మేడారం మహాపండగ అనేక జ్ఞాపకలాలను ప్రజలకు మిగిల్చింది. అధికారయంత్రాంగం,మంత్రులు ఇక్కడే మకాం వేసి చేసిన కృషి ఫలించింది. ప్రజలు ఎక్కడా తమకు అసౌకర్యం కలిగిందని అనలేదు. కొందరు రాజకీయనాయకులు నోరు పారేసుకున్నా ప్రజలు మాత్రం భక్తి పారవశ్యంతోనే అమ్మవార్లను దర్శించుకున్నారు. మాకు ఫలానా సౌకర్యం కలగలేదనో, ఫలానా దగ్గర మాకు అసౌక్యం కలిగిందనో ఎక్కడా వారు వెల్లడించలేదు. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవార్లపై మనసు లగ్నం చేసి తమ కోర్కెలను విన్నివించుకున్నారే తప్ప ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుపట్టక పోవడం గమనార్హం. ఇకపోతే నమ్ముకున్న భక్తులపై ఆ తల్లులు తమ చల్లని చూపు చూపారు. నాలుగు రోజుల మహాజాతరలో వన దేవతలను దర్శించుకుని తిరుగు పయనమైన భక్తులపై చిరు జల్లులు కురిపించి తమ చల్లని కరుణను చూపారు. రెండేళ్ల ఎదురుచూపుల తర్వాత దీవెనలు అందించేందుకు జనంలోకి వచ్చిన వనదేవతలు భక్త కోటికి వరుణ సందేశం ఇచ్చి, మాయమయ్యారు. మరో రెండేళ్లపాటు ప్రజలకు తెలియని అనుభూతి కొనసాగనుంది.

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించడం, స్వరాష్ట్రంలో జరుగుతున్న మూడవ జాతర కావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశారు. దీంతో సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చి తల్లులను కనులారా దర్శించుకున్నారు. అమ్మలపై ఉన్న నమ్మకంతో ప్రజలు భారీగా పోటెత్తడంతో మేడారం వీధులు జనసాగరమయ్యాయి. గద్దెలపై కొలువైన వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చిన ప్రజలు ఓపికగా వేచి ఉన్నారే తప్ప ఎక్కడా ఎలాంటి అలజడి కలిగించలేదు. ఇదంతా ఆ దేవతల అనుగ్రహం తప్ప మరోటికాదు. అందుకే తమ శక్తిమేరకు కొండంత దైవం, కొంగు బంగారానికి కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు తల్లులను దర్శించుకొని తరించారు.కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా, రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్ తదితరులు దర్శించుకున్నవారిలో ఉన్నారు. తల్లుల్ని కనులారా వీక్షించిన భక్తులు ఇంటిబాట పడుతుండడంతో జనంతో కిటకిటలాడిన మేడారం మెల్లగా అడవిగా మారిపోయింది. గద్దెలమీద కొలువైన తల్లులను భక్తులు, ప్రముఖులు చివరి రోజు పెద్ద సంఖ్యలో దర్శించు కున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం కానుకలుగా సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రంవేళ గిరిజన పూజారులు తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, వనప్రవేశం చేయించారు. సమ్మక్కను చిలుకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, పగిడిద్దరాజును పూనుగొండ్లకు, గోవిందరాజును కొండాయికి సాగనంపారు. సాయంత్రం వర్షం కురవగా, భక్తులు తన్మయత్వంతో ఊగి పోయారు. రెండేళ్లకు మళ్లీ వస్తామని చెబుతూ స్వస్థలాలకు పయనమయ్యారు.కోట్లాది భక్తుల కొంగు బంగారమై నిలిచిన వనదేవతల కోసం వచ్చిన జనమంతా నాలుగురోజులపాటు మురిసిపోయింది.. కోళ్లు, మేకలు, గొర్రెలు తలలు తెంచుకుని తల్లికి హారతి పట్టాయి. ఓ రకంగా చెప్పాలంటే నాలుగు రోజుల పాటు అద్భుత దృశ్యాలతో మేడారం పులకించిపోయింది. ఈ దృశ్యం చూసేందుకు కనివిని ఎరుగని రీతిలో జనగంగ ఉప్పొంగింది. మొత్తంగా మేడారం జాతర పరిపూర్ణమైంది.. జాతర ఘట్టాన్ని అపురూప సన్నివేశంగా కళ్లారా వీక్షించేందుకు లక్షలాదిగా వచ్చిన ప్రజల్లో గూడుకట్టుకుని ఉన్న నమ్మకమే ప్రధానమని తెలిసిపోయింది. పండగ గిరజనులదే అయినా ప్రజలంతా తమదిగా భావించి వనదేవతలను కొలిచారు. డోలి విన్యాసాలు.. కొమ్ము పాటలు, తుడుందెబ్బ ఆదివాసీ సంప్రదాయాలు ఆ తల్లికి ఇష్టమని ఆచరించారు. అందుకే ఈ నాలుగు రోజులు మేడారం ఒక్కసారిగా భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. జనం గూడారాల్లోంచి వచ్చి చిలకలగుట్ట చుట్టూ వాలిపోయారు. పొర్లు దండాలతో పులకించిపోయారు. పసుపు, కుంకుమను దారి పొడవునా చల్లారు. శివసత్తులు పూనకాలతో హోరెత్తించారు. మేడారం గ్రామం వరకు ఒక్కటే సందోహం. ఇసుక పోస్తే రాలని జనం. సమ్మక్క తల్లికి జై.. అంటూ మొక్కుల నాదంతో మార్మోగింది. మంత్రులుఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ వరంగల్ తూర్పు, ములుగు, భద్రాచలం ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, సీతక్క, పోదెం వీరయ్య, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషన్ క్రిస్టినా జడ్ చోంగ్తు, కలెక్టర్లు ఆర్వీ కర్ణన్, కృష్ణ ఆదిత్య, మేడారం జాతర నోడల్ ఆఫీసర్ వీపీ గౌతమ్ సహ ఆదివాసీ సంఘాలు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించి ప్రజలకు ఏకష్టం రాకుండా చూశారు. వారు నిజంగా అభినందనీయులు.

నిజామాబాద్ పసుపు వ్యాపారుల మాయాజాలం

దూరప్రాంతాల రైతులకు తక్కువ ధరలతో టోపీ

పెట్టుబడి కూడా రావడం లేదని అన్నదాతల ఆందోళన

స్పైసెస్ బోర్డు రంగంలోకి దిగి ఆదుకుంటేనే మేలు

నిజామాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ)నిజామాబాద్ మార్కెట్‌లో పసుపు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి చక్రం తిప్పుతున్నారు. ముఖ్యంగా పసుపు నాణ్యత నిర్ధారణ విషయంలో పలు తిరకాసులు సృష్టించి దూరప్రాంతాల నుంచి వచ్చే రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అలాగే వ్యాపారులంతా కలిసి కృత్రిమ ధరను నిర్ధారిస్తున్నారని చెబుతున్నారు. పసుపు పంట కొనుగోలుపై అవగాహన లేని రైతులు తమ అవసరాల దృష్ట్యా తక్కువ ధరకైనా సరే పసుపును విక్రయిస్తున్నారు. ధూరభారంతో పాటు రవాణా చార్జీలు, ఇతర ఖర్చులను పరిగణలోకి తీసుకొని వారు వ్యాపారుల వలకు చిక్కుకుంటున్నారు. వ్యాపారులు సైతం వధకం ప్రకారం దూరం నుంచి తీసుకువచ్చిన పసుపును రైతులు వెనక్కి తీసుకుపోలేరన్న సాకుతో ధరల పేరిటా దోచుకుంటున్నారు. గతంలో కూడా కొంతమంది పసుపు వ్యాపారులు రైతుల నుంచి పసుపును కొనుగోలు చేసి వారికి ఆ కొనుగోలుకు సంబంధించిన డబ్బులు చెల్లించకుండా ఉడాయించినట్లు విమర్శలున్నాయి. రైతులకు పంటను కొనుగోలు చేయగానే చెల్లింపులు జరపకుండా నెల రోజుల వరకు ఆ చెల్లింపులకు సంబంధించి రసీదులు ఇస్తున్నారు. ఇలా వ్యూహాత్మకంగా పసుపు వ్యాపారులు రైతులే లక్ష్యంగా చేసుకొని దోపిడీకి పాల్పడుతున్నట్లు విమర్శలున్నాయి.

ప్రతియేటా నిర్మల్ జిల్లాలోని రైతాంగంతో పసుపు పంట చెలగాటమాడుతోంది. ఓ యేడు పసుపు ధర ఆకాశాన్నంటడంతో మరో యేడు ఆ ధర పాతాళంలోకి పడిపోతోంది. దాదాపు 22వేల ఎకరాల్లో రైతులు పసుపు పంటను సాగు చేశారు. గత సంవత్సరం క్వింటాకు రూ.9వేల రూపాయల ధర పలుకగా ఈసారి ఆ ధర రూ.4వేల నుంచి రూ.5వేల మధ్యకే పరిమితమైంది. 50శాతానికి పైగా ధర పడిపోవడంతో ఇక్కడి అన్నదాతలు విలవిల్లాడుతున్నారు. అయితే నిర్మల్ ప్రాంతంలో పసుపుకు సరైన మార్కెటింగ్ సౌకర్యం లేనికారణంగా ఇక్కడి రైతులు ఆ పంటనంతా నిజామాబాద్‌కు తరలిస్తుంటారు. మరికొంతమంది రైతులు ఎక్కువ ధర కోసం పసుపును మహారాష్ట్రలోని సాంగ్లీకి తరలించి అమ్ముకుంటారు. అయితే గత సంవత్సరం నిజామాబాద్ మార్కెట్ క్వింటా పసుపు ధర రూ. 9వేల వరకు పలికింది. దీని కారణంగా రైతులు పెద్ద మొత్తంలోనే లాభాలు గడించారు. అదే ఊపుతో ఈసారి కూడా పసుపు పంటను సాగుచేశారు. ఇతర పంటల కన్నా పసుపు పంటకు పెట్టుబడి ఎక్కువగా అవసరం అవుతుంది. పసుపు పంటకు రూ.లక్ష వరకు పెట్టుబడి అవసరం అవుతోంది. అయితే ఎకరానికి 20 క్వింటాళ్ల పంట దిగుబడి కావాల్సి ఉంది. ప్రస్తుతం ఎకరానికి 15 నుంచి 16 క్వింటాళ్ల పంట మాత్రమే చేతికి వస్తోంది. ధర కూడా గణనీయంగా పతనమైంది. నిజామాబాద్ లోని కొంతమంది పసుపు వ్యాపారులు పథకం ప్రకారం ధరలను తగ్గించి రైతులతో చెలగాటం ఆడుతున్నట్లు ఆరోపణలు న్నాయి. జాతీయ, అంతర్జాతీయ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకొని పసుపు ధరను ఖరారు చే యాల్సి ఉన్నా నిజామాబాద్ వ్యా పారులు మాత్రం రైతుల అవస రాలను దృష్టిలో పెట్టుకొని ధరలను గణనీయంగా తగ్గించి కొనుగోలు జరుపుతున్నారన్న ఫిర్యాదులున్నాయి. ప్రస్తుతం ఉన్న ధరతో పోల్చు కుంటే రైతుకు ఎకరానికి 20వేల వరకు నష్టం వస్తోందంటున్నారు. నిజామాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న స్పైస్ బోర్డుతో పసుపు పంటకు లాభాలు చేకూరే అవకాశాలు ఉంటాయో లేదోననే సందిగ్ధత నెలకొంటోంది. స్పైసెస్ బోర్డుకు ధర నిర్ణయాక అధికారం ఉం టుందా అనే అంశంపై మీమాంస నెలకొంది. ఒకవేళ స్పైస్ బోర్డు ధర విషయంలో స్వయం నిర్ణయాధికారం కలిగి ఉంటే అది రైతులకు ఎంతో తోడ్పడనుందంటున్నారు. స్పైస్ బోర్డు పరిధిలో పసుపుతోపాటు మిర్చి తదితర సుగంధ ద్రవ్యాల పంటలకు వేలు జరగనుందంటూ సర్కారు ప్రకటించడం పట్ల రైతులు సంబుర పడుతున్నారు. అయితే సరైన మార్కెటింగ్ సౌకర్యంతో పాటు గిట్టుబాటు కల్పనపై స్పైస్ బోర్డుకు అధికారం లేనట్లయితే అది ఏర్పాటైనప్పటికీ ఎలాంటి ప్రయోజనం ఉండబోదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్పైస్ బోర్డు ఏర్పాటు నిర్ణయం వెలువడినప్పటికీ దానికి సంబంధించిన విధి విధానాలు, స్పష్టమైన మార్గ దర్శకాలు, అది ని ర్వర్తించే బాధ్యతల విషయంలో స్పష్టత రాలేదు. కేంద్ర ప్రభుత్వం మార్గ దర్శకాలు విడుదల చేసిననప్పుడే ఈ బోర్డుపై స్పష్టత వస్తుందంటున్నారు.

ప్రైవేట్ వ్యాపారుల వలలో రైతులు

రుణాలివ్వడంలో బ్యాంకుల నిరసక్తత

సకాలంలో పెట్టుబడి అందక ఇక్కట్లు

జగిత్యాల,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): రబీలో పంట సాగు చేస్తున్న రైతులకు పెట్టుబడి కోసం సకాలంలో రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నా రైతులకు రుణాలు అందక ఇక్కట్లు పడుతున్నారు. రబీ సీజన్ ప్రారంభమై రెండు మాసాలు గడుస్తున్నా ఇప్పటికీ 46 శాతం మేరకే రుణాలు అందాయి. మార్చి నెలాఖరు వరకు గడువు ఉన్నప్పటికీ రైతులకు పంటలు వేసే సమయంలోనే డబ్బులు అవసరం ఉంటాయి. కానీ అధికారులు రుణాలు ఇవ్వకపోవడంతో రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నా బ్యాంక్ అధికారులు చొరవ తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వ్యవసాయం చేస్తున్న రైతులకు పంటల సాగుకు ఖర్చు పెరుగుతుండటంతో ప్రభుత్వం కూడా పంట రుణాలు పెంచాలని నిర్ణయించింది. కానీ దీనిపై ఇప్పటికీ అధికారులు రైతులక

రేవతితో నిఖిల్ కుమారస్వామి ఎంగేజ్ మెంట్

బెంగళూరు, ఫిబ్రవరి 10: కర్ణాటక మాజీ సీఎం హెచ్‌డీ కుమారస్వామి కుమారుడు నిఖిల్ త్వరలోనే ఇంటివాడు కానున్నారు. ఆదివారం బెంగళూరులో కాంగ్రెస్ నేత ఎం కృష్ణప్ప మేనకోడలు రేవతితో నిఖిల్ నిశ్చితార్థం జరిగింది. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనవడైన నిఖిల్ 2016లో జాగ్వార్ చిత్రంతో సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. నిఖిల్ ఆ తర్వాత 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాండ్య (కర్ణాటక)నుంచి పోటీ చేసి ఓడిపోయారు. సుమలత అంబరీస్ మాండ్య నుంచి గెలుపొందారు.

విద్యుత్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలి

సిద్దిపేట,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో పంచాయతీల విద్యుత్తు బకాయిలకు సంబంధించి పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. కొత్తగా వచ్చిన సర్పంచ్‌లు వీటిని చెల్లించాలని అంటున్న ప్రభుత్వం అందుకు మార్గాలు చూపాలన్నారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేసుకుంటూ పంచాయతీలకు భారం మోపుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు గుండుసున్నా చూపుతోందని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు బ్జడెట్‌లో ఎన్ని నిధులు కేటాయిస్తారనే దానిపై సీఎం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. సర్పంచుల విధులు, అధికారాల గురించి సీఎం వర్క్‌షాపు నిర్వహించి పలు అంశాలను ప్రస్తావించారన్నారు. సర్పంచులు అందుబాటులో పారదర్శకంగా ఉండాలని, ఈజీఎస్ ద్వారా మొక్కల పెంపకం చేపట్టాలని, విద్యుత్తు బకాయిలు ఉండకూడదన్నారు. జిల్లా పరిషత్‌లు ఉత్సవ విగ్రహాలుగా ఉంటున్నాయని సీఎం చెబుతున్నారని, అధికార పార్టీ ఆధీనంలో ఉన్న వీటిని ఎందుకు బలోపేతం చేయడం లేదని ప్రశ్నించారు.

స్థానిక సంస్థలకు 29 శాఖలను బదలాయింపు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని చెప్పారు.

కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు

వరంగల్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని ఉమ్మడి జిల్లా కార్మిక సంక్షేమాధికారి తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారాలు అన్ని జిల్లాల్లోని సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందవచ్చన్నారు. దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టుల్లో పనిచేసే వారి పిల్లలు అర్హులని అన్నారు. టెన్త్, ఐటీఐ విద్యార్థులకు రూ.వెయ్యి, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.1500, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బీఎస్‌సి అగ్రికల్చర్, వెటర్నరీ, నర్సింగ్ హార్టికల్చర్, బీఎస్ఏ, ఎంఎస్ఏ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీబీఏ, ఎంబీఏ, డిఎ÷-లామా ఇన్ మెడికల్ లేబరెటరీ టెక్నీషియన్, పిజీ డిప్లమా ఇన్ మెడికల్ లాబోరేటరీ టెక్నిషియన్ కోర్సులకు రూ.2000 ఉపకార వేతనం చెల్లిస్తున్నారు. అభ్యర్థులు క్లాస్, కోర్సుల్లో మార్కుల శాతం ఆధారంగా ఎంపిక ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు సంబంధిత సహాయ కమిషనర్లు మే నాటికి లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారని ఆ ప్రకటనలో తెలిపారు.

ఇక ఫైళ్లన్నీ కంప్యూటరీకరణ

-అధికారులకు కలెక్టర్ సూచన

నిర్మల్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): నిర్మల్ జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ జిల్లాలో తనదైన ముద్ర వేస్తున్నారు. ఇందులో భాగంగా పలు చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆయా శాఖల పరంగా ఆదేశాలు ఇవ్వడంతో పాటు కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లన్నీ ఈ-ఫైలింగ్ ద్వారానే పూర్తి చేయాలని ఆదేశించారు. తాజాగా జిల్లాలోని ఐదు గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్‌ల చెక్ పవర్‌లను రద్దు చేశారు. నిర్మల్ జిల్లాలోని 396 పంచాయతీలకు గాను ఐదు పంచాయతీలకు చెందిన సర్పంచ్‌లు ట్రాక్టర్ల కొనుగోలులో రిజర్వేషన్‌లు సకాలంలో పాస్ చేయక పోవడంతో పాటు జిల్లా కమిటీ ట్రాక్టర్ల కొనుగోలుకు ఆమోదం తెలప లేదు. మిగిలిన 391 పంచాయతీలు సకాలంలో రిజర్వేషన్‌లు పూర్తి చేశారు. పూర్తి చేయని కడెం మండలానికి చెందిన లక్ష్మీసాగర్, కొర్రతండా, నిర్మల్ మండలానికి చెందిన డ్యాంగాపూర్, పెంబి మం డల కేంద్రం పంచాయతీతో పాటు ఖానాపూర్ మండలంలోని ఎక్బాల్‌పూర్ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు ట్రాక్టర్‌ల కొనుగోలుతో పాటు ఇతర చెక్కుల మీద సంతకాలను చేయకుండా నిలుపు చేశారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల పంచాయతీ అధికారులకు అధికారాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సంబందించిన ట్రెజరీ అధికారులు, బ్యాంకు మేనేజర్‌లు ఐదుగురి మినహా మిగిలిన సర్పంచ్‌ల చెక్కులను హనర్ చేయాలంటూ ఆదేశాలిచ్చారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి: కలెక్టర్

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ):ప్రతి విద్యార్థి ఇష్టపడి చదవాలని, అప్పుడే విజయం మీ వెంట వస్తుందని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. పదో తరగతి పరీక్షలలో మీరంతా కష్టపడి చదివి వంద శాతం ఉ త్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకూడదని తెలిపారు. వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న మీరంతా మంచి ఫలితాలను సాధించాలన్నారు. మంచిగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకుంటే.. మీ జీవితం అంత వెలుగుల్లో ఉంటుందని తెలియజేశారు. ప్రత్యేక తరగతుల్లో విద్యార్థుల స్నాక్స్, బుక్ మెటీరియాల్‌ను అందజేస్తారని తెలిపారు. గ్రామాల నుంచి పాఠశాలలో ఏర్పాటు చేసే ప్రత్యేక తరగతులను హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా ఆటో ద్వారా రావాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉండాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగాలని తెలియజేశారు. ఆ దిశగా మీరంతా కష్టపడి చదివి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని అత్యధిక స్థాయిలో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు స్పష్టం చేశారు.

కెసిఆర్‌తోనే రైతు సంక్షేమం

మహబూబాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్‌తోనే రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. అదే విధంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం లోని ప్రతీ చెరువు, కుంటను గోదావరి జలాలతో నింపి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని చెప్పారు. టీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుతోనే ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

ఘనంగా ఆస్కార్ అవార్డుల పండుగ

లాస్ఎంజిల్స్ డాల్బీ థియేటర్‌లో వేడుకలు
ఉత్తమ నటుడు - జోక్విన్ ఫీనిక్స్ (జోకర్),
ఉత్తమ నటి - రెనీ జెల్వెగర్,ఉత్తమ చిత్రం -పారాసైట్,

లాస్ ఏంజిల్స్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): లాజ్ఎంజిల్స్‌లో 2020 ఆస్కార్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది . లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్ లోహాలీవుడ్ తారలతో పాటు పలు దేశాలకి చెందిన నటీనటుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. ప్రపంచంలోని తారలంతా ఒకే చోట చేరడంతో డాల్బీ థియేటర్ ప్రాంగణం సందడిగా మారింది. ప్రపంచంలో అతి పెద్ద సినీ పండుగ ఆస్కార్ అవార్డుల వేడుక ఘనంగా ప్రారంభమైంది. హాలీవుడ్ తారలతో పాటు పలు దేశాలకి చెందిన నటీనటుల సమక్షంలో ఈ వేడక అంగరంగ వైభవంగా జరుగుతుంది. లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరుగుతున్న ఈ వేడుకలో నటించడం అనేది ఒక ఆర్ట్. నటీనటులు ఎవరైన నటీమణులు రెడ్ కార్పెట్‌పై హోయలు పోయలు ప్రేక్షకులని కంప్లీట్‌గా పాత్రలోకి తీసుకెళితే పోతున్నారు. ప్రపంచంలోని తారలందరు వారు పోషించిన పాత్రకి సార్థకం ఒకే చోట చేరడంతో ఆ ప్రాంగణం చేకూరుతుంది. జాక్విన్ ఫొనిక్స్ పోషించిన శోభాయమానంగా మారింది. 92వ ఆస్కార్ జోకర్ పాత్ర అలాంటిదే. ప్రపంచవ్యాప్తంగా అవార్డుల కార్యక్రమంలో పలు విభాగాలకి ఎంతోమంది అభిమానులను దక్కించుకున్న సంబంధించి అవార్డులు దక్కాయి. రోర్డ్ కిరాతకమైన కామిక్ క్యారెక్టర్ జోకర్. సిగరెట్ వర్సెస్ ఫెరారీకి బెస్ట్ సౌండ్ ఎడిటింగ్, ఫిల్మ్ ఎడిటింగ్, 1917మూవీకి అవార్డుల పంట ఎఫెక్ట్స్, సౌండ్ మిక్సింగ్ విభాగాల్లో 3 ఆస్కార్లు దక్కాయి. ఫీచర్ డాక్యుమెంటరీగా అమెరికన్ ఫ్యాక్టరీ నిలిచింది. లిటిల్ ఉమెన్ చిత్రానికి బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్ గా జాకెట్‌లైన్ దురెన్ ఆస్కార్ దక్కింది. బార్బరా లింగ్, నాన్సి హైకి బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ కేటగిరిలో అవార్డ్ దక్కింది. ది నైబర్స్ విండోకు బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ అవార్డు వచ్చింది. బాంబ్ షెల్ మూవీకి బెస్ట్ మేకప్, హెయిర్ స్టైలింగ్ విభాగాల్లో ఆస్కార్లు దక్కాయి. ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలింగా హెయిర్ లవ్ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ దక్కగా, ఉత్తమ సహాయ నటుడిగా బ్రాడ్‌పిట్ (వన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ హాలీవుడ్), బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిలింగా టాయ్ స్టోరీ చిత్రాలు అవార్డులని దక్కించుకున్నాయి. కాగా, ఆస్కార్ కిరీటం అందుకునేందుకు మొత్తం తొమ్మిది చిత్రాలు బరిలో నిలిచాయి. వాటిలో జోకర్, పారాసైట్, 1917, మ్యారేజ్ స్టోరీ, ది ఐరిష్ మ్యాన్, జోజో రాబిట్, లిటిల్ ఉమెన్, ఫోర్డ్ వర్సెస్ ఫెరారి, ఒన్స్ ఎపాన్ ఏ టైమ్ ఇన్ హాలీవుడ్ చిత్రాలు ఉన్నాయి.నటన అనేది కొందరికి పుట్టుకతో వస్తుంది. మరి కొందరికి అభ్యాసం చేస్తే లభిస్తుంది. అయితే నటించడం అనేది ఒక ఆర్ట్. నటీనటులు ఎవరైన పాత్రకి సార్థకం చేకూరుతుంది. జాక్విన్ ఫొనిక్స్ పోషించిన పాత్ర అలాంటిదే. ప్రపంచవ్యాప్తంగా అవార్డుల కార్యక్రమంలో పలు విభాగాలకి ఎంతోమంది అభిమానులను దక్కించుకున్న సంబంధించి అవార్డులు దక్కాయి. రోర్డ్ కిరాతకమైన కామిక్ క్యారెక్టర్ జోకర్. సిగరెట్ వర్సెస్ ఫెరారీకి బెస్ట్ సౌండ్ ఎడిటింగ్, ఫిల్మ్ ఎడిటింగ్, 1917మూవీకి అవార్డుల పంట ఎఫెక్ట్స్, సౌండ్ మిక్సింగ్ విభాగాల్లో 3 ఆస్కార్లు దక్కాయి. ఫీచర్ డాక్యుమెంటరీగా అమెరికన్ ఫ్యాక్టరీ నిలిచింది. లిటిల్ ఉమెన్ చిత్రానికి బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్ గా జాకెట్‌లైన్ దురెన్ ఆస్కార్ దక్కింది. బార్బరా లింగ్, నాన్సి హైకి బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ కేటగిరిలో అవార్డ్ దక్కింది. ది నైబర్స్ విండోకు బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ అవార్డు వచ్చింది. బాంబ్ షెల్ మూవీకి బెస్ట్ మేకప్, హెయిర్ స్టైలింగ్ విభాగాల్లో ఆస్కార్లు దక్కాయి. ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిలింగా హెయిర్ లవ్ చిత్రానికి ఆస్కార్ అవార్డ్ దక్కగా, ఉత్తమ సహాయ నటుడిగా బ్రాడ్‌పిట్ (వన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ హాలీవుడ్), బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిలింగా టాయ్ స్టోరీ చిత్రాలు అవార్డులని దక్కించుకున్నాయి. కాగా, ఆస్కార్ కిరీటం అందుకునేందుకు మొత్తం తొమ్మిది చిత్రాలు బరిలో నిలిచాయి. వాటిలో జోకర్, పారాసైట్, 1917, మ్యారేజ్ స్టోరీ, ది ఐరిష్ మ్యాన్, జోజో రాబిట్, లిటిల్ ఉమెన్, ఫోర్డ్ వర్సెస్ ఫెరారి, ఒన్స్ ఎపాన్ ఏ టైమ్ ఇన్ హాలీవుడ్ చిత్రాలు ఉన్నాయి.నటన అనేది కొందరికి పుట్టుకతో వస్తుంది. మరి కొందరికి అభ్యాసం చేస్తే లభిస్తుంది. అయితే నటించడం అనేది ఒక ఆర్ట్. నటీనటులు ఎవరైన పాత్రకి సార్థకం చేకూరుతుంది. జాక్విన్ ఫొనిక్స్ పోషించిన శోభాయమానంగా మారింది. 92వ ఆస్కార్ జోకర్

మొక్కలే మానవాళికి జీవనాధారం

గుజరాత్, ఫిబ్రవరి 10:: మొక్కలే మానవాళికి జీవనాధారమనీ, నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా తయారై, యావత్ జీవకోటికి ఆక్సిజన్ అందిస్తాయని అర్బన్ ఫారెస్ట్రీ ఓఎస్‌డీ క్రిష్ణ అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఆయన గుజరాత్‌లోని కేవదీయలో గల స్టాట్యూ ఆఫ్ యూనిటీ, ఆరోగ్యవన్ ప్రాంగణంలో కాళేశ్వరం ప్రధాన ఇంజనీర్ వెంకటేశ్వర్లుతో కలిసి మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రీన్ ఇండియా చాలెంజ్ మహత్తరమైనదిగా కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారాయన. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి చాలా అవసరం. ప్రకృతిని కాపాడుకొని, ప్రకృతితో మమేకమైతే ఎలాంటి విపత్తులు సంభవించవని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ క్రమంలో ఆయన ఐఎల్ఎఫ్ఎస్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శ్రీని బండ, టీఎస్ఐఐసీ సీఈవో మధుసూదన్ సహా అన్ని హరిత హోటళ్ల మేనేజర్లు, పర్యాటక శాఖ విభాగాధిపతులు మొక్కలు నాటాలని కోరారు.

గోల్డ్ ఛాలెంజ్‌గా తీసుకుని అందరూ మొక్కలు నాటాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 10: టీఆర్ఎస్ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా సీఎంఓ మంతా శ్రీనివాస్ రావు మొక్కలు నాటారు. భూపాలపల్లి డిప్యూటీ సీఎంఓ డాక్టర్ పద్మజ విసిరిన గ్రీన్ ఛాలెంజ్ స్వీకరించి ఈరోజు మంత శ్రీనివాస్ రావు కొత్తగూడెం ప్రధాన వైద్య కార్యాలయంలో మూడు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న జోగినిపల్లి సంతోష్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. వాతావరణంలోని హెచ్చుతగ్గులు సమతుల్యత పాటించాలి అంటే మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంతోష్ కుమార్ అనుకున్న పదికోట్ల మొక్కలు నాటే లక్ష్యానికి మనవంతుగా సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా మన సింగరేణి ప్రాంతంలో విపరీతంగా ఉష్ణోగ్రతలు హెచ్చుతగ్గులు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని గోల్డ్ ఛాలెంజ్ గా తీసుకుని అందరూ విరివిగా మొక్కలు నాటి మనకు, భావితరాలకు మంచి ఆరోగ్య కరమైన వాతావరణం అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎంఓ నళిని, కమ్యూనికేషన్ సెల్ సిబ్బంది, తోటి ఉద్యోగులు పాల్గొన్నారు.

బస్సులో మంటలు: పది మంది దుర్మరణం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 10: ఒడిశాలో ఆదివారం జరిగిన ఘోర దుర్ఘటనలో పది మంది ప్రాణాలు కోల్పోయారు. 11 కేవీ విద్యుత్ వైర్లకు బస్సు తగలడంతో షార్ట్‌సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకొంది.

గంజాం జిల్లా గొలంతర ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో పది మంది మరణించగా, కనీసం 22 మందికి తీవ్ర గాయాలయ్యాయి. బరంపూర్ సదర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జయంత్ కుమార్ మహాపాత్రో కథనం మేరకు.. పెళ్లి సంబంధం మాట్లాడుకోవడానికి జంగల్‌పాడు నుంచి చికరాడకు 47 మంది బస్సులో వెళ్తున్నారు.

ఈ క్రమం లో బస్సు మందరాజ్‌పూర్‌కు వచ్చే సరికి మోటార్‌సైకిల్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ వాహనాన్ని ఎడమవైపుకు మళ్లించాడు. దీంతో 11 కేవీ విద్యుత్ వైర్లు బస్సు ను తగలడంతో షార్ట్‌సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు ఉన్న ప్రయాణికుల్లో పది మంది అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మిగిలినవారు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలియగానే బరంపురం, గొళంత్ర నుంచి పోలీసులు, అగ్నిమాపక సిబ్బం ది ఘటనాస్థలికి చేరుకునిసహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను బరంపురంలోని ఎంకెసీజె మెడికల్ కళాశాల ఆసుపత్రికి తరలించారు

. తీవ్రగాయాలు, విద్యుత్ షాక్ కారణంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉం దని పోలీసులు తెలిపారు. జుంగల్‌పాడు, మంద్రాజ్‌పూ ర్ తదితర సరిహద్దు గ్రామాలలో తెలుగువారు ఎక్కువగా ఉండటంతో ప్రమాదం గురించి తెలియగానే ఇచ్ఛాపురం ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

తమ బంధువులు ఎవరైనా ఉన్నారేమోనని ఆరా తీశారు. గొళంత్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం నవీన్ పట్నాయక్‌గ్రాంతి

ఈ ఘోర దుర్ఘటన పట్ల ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్రగ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తక్షణ సహాయంగా రెండు లక్షల రూపాయిల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు ఉచిత వైద్య సహాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది. ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పద్మనాభ బెహరా స్పష్టం చేశారు. కేంద్ర పెట్రోలియం, ఉక్కు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బస్సు ప్రమాదం పట్ల తీవ్రగ్రాంతి వ్యక్తం చేస్తూ క్షతగాత్రులు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో ఎం కాకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

IN THE COURT OF THE M.A.C.T-CUM-XII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD
M.V.O.P. NO.156 OF 2019

Between:
Mr.L. Krishna Reddy
.....Petitioner
And
Mr. G. Ramesh and Others
..... Respondents

To
Mr. G. Ramesh, S/o. G. Venkataiah Age: Major, Owner of Bike bearing No.AP 10 AK 7339, H.No.12-10-158, Seethaphalmandi, Secunderabad.
Respondent No.1

Whereas the above named Petitioners filed compensation petition against you and The New India Assurance Company .Ltd for a sum of Rs.2,00,000/- for the accident caused by your Bike bearing No.AP 10 AK 7339, on 1-07-2018 at Kanchanbagh ps Limites. The above case is posted to **17-02-2020.** You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined expate.

(BY ORDER OF THE Honble COURT)
C. VENU GOPAL REDDY
S. VENKAT REDDY
A.POORNA CHANDRA RAO
Advocates.
off: 2-4-120/18, Swaroop Nagar Uppal, Hyderabad
Ph: 9440431541

IN THE COURT OF THE M.A.C.T-CUM-XXVII ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD
M.V.O.P. NO.130 OF 2019

Between:
Mrs. H. Venkatamma and another
.....Petitioner
And
M/s. Sara Transport and others
..... Respondents

To
1). M/s. Sara Transport, Rep by VT. Stenphen, Age: Major, Occ: Owner of Tanker bearing No.AP 10V 4852, H.No.10-3-18/B, East Marredpally, Secunderabad
Respondent No.1
2) Mr. Armugam, S/o. Balaraman, Age: 41 years, Occ: Driver of Tanker bearing No.AP 10V 4852, H.No.10-3-18/B, East Marredpally, Secunderabad.
...Respondent No.3

Whereas the above named Petitioners filed compensation petition against you and National Insurance Co.Ltd for a sum of Rs.10,00,000/- for the accident caused by Vehicle Tanker bearing No.AP 10V 4852, on 08-03-2010 at Makthal ps Limites. The above case is posted to **02-03-2020.** You are hereby summon to appear either in person or through pleader with your defence if any at 10.30 A.M. on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined expate.

(BY ORDER OF THE Honble COURT)
C. VENU GOPAL REDDY
S. VENKAT REDDY
A.POORNA CHANDRA RAO
Advocates.
off: 2-4-120/18, Swaroop Nagar Uppal, Hyderabad
Ph: 9440431541

1917.. కిక్కెక్కించే కెమెరావర్క్

హైదరాబాద్, ఫిబ్రవరి 10: కెమెరా వర్క్‌లో ఉన్న మజా ఏంటో చూపాడు రోజర్ డీకిన్స్. సుమారు రెండు గంటల సినిమాను.. కేవలం సింగిల్ టేక్ తరహాలో చూపించాడు. మొదటి ప్రపంచ యుద్ధం ఆధారంగా తీసిన 1917 సినిమాకు.. రోజర్ సినిమాటోగ్రాఫర్‌గా చేశాడు. ఈ యేటి ఆస్కార్ అవార్డుల్లో బెస్ట్ సినిమాటోగ్రాఫర్ అవార్డును రోజర్ డీకిన్స్ ఎగురేసుకుపోయాడు. జర్మనీ వేసిన ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు .. ఇద్దరు బ్రిటీష్ సర్జెంట్లు ఓ టాస్క్‌తో ముందుకు వెళ్తారు. కెప్టెన్ మెకంజీకి హీరో తన దగ్గర ఉన్న లేఖను అందించాలి. ఈ క్రమంలో ముందుకు సాగే ఈ సినిమా.. వార్ డ్రామాలో ఉండే అన్ని థ్రిల్స్‌ను ప్రజెంట్ చేసింది. కానీ ఆ అద్భుతాలన్నింటికీ కెమెరా వర్క్ దిక్సూచీలా పని చేసింది.

రకరకాల ఫ్రేమ్‌లతో సాధారణంగా ఫిల్మ్‌ను ఆకట్టుకునే రీతిలో తీస్తుంటారు. కానీ ఈ సినిమా కోసం డైరక్టర్ శ్యామ్ మెండిస్ ఇచ్చిన ఆదేశాలను కెమెరామన్ రోజర్ డీకిన్స్ బాధ్యాతయుతంగా నిర్వర్తించాడు. ఫస్ట్ ఫ్రేమ్‌ను కూల్‌గా స్టార్ట్ చేసిన డైరక్టర్ ఆ తర్వాత.. సినిమాను ఉత్కంఠ స్థాయికి తీసుకువెళ్తాడు. పెద్ద పెద్దగా డైలాగులు లేకుండానే.. సినిమా అలా దూసుకువెళ్తుంది. కనురెప్ప కొట్టకుండా, పక్కకు తిరగకుండా చేసే రీతిలో కెమెరా పనితనం కనిపిస్తుంది. కెప్టెన్‌ను వెతుక్కుంటూ బంకర్ల నుంచి హీరో వెళున్న సన్నివేశాలను కళ్లకు కట్టినట్లు తీశారు. ఇదంతా ఒక సింగిల్ ఫ్రేమ్‌లా ఉంటుంది. బ్రేక్‌లేని కెమెరా వర్క్ అన్నట్లుగా తోస్తుంది.

అలెక్సా మినీ ఎల్ఎఫ్ కెమెరాలతో ఈ సినిమాను షూట్ చేశారు. రెండేళ్ల క్రితమే బ్లేడ్ రన్నర్ 2049 సినిమాకు రోజర్ ఆస్కార్ గెలుచుకున్నాడు. గతంలో చాలా సినిమాలకు నామినేట్ అయ్యాడు. 1917 కోసం డీకిన్స్ చాలా కష్టపడాల్సి వచ్చింది. సహజసిద్ధమైన వెలుతురులో చాలా వరకు సన్నివేశాలను షూట్ చేశారు. అవన్నీ సింగిల్ ఫ్రేమ్ మాదిరిగా కనిపించేందుకు ఆయన తీవ్రంగా శ్రమించాడు. 2015లో ఆస్కార్ గెలుచుకున్న బర్డ్‌మ్యాన్ కూడా సింగిల్ టేక్ తరహాలో షూట్ చేశారు. సాలిబరీలోని మిలిటరీ ట్రైనింగ్ సెంటర్‌లో 1917 సినిమాను కేవలం 65 రోజుల్లో తీశారు. కానీ మిగితా పని అంతా ఎడిటర్ లీ స్మిత్ చూసుకున్నాడు. సినిమాలో ఓ టేక్ అత్యధికంగా 9 నిమిషాలు ఉంటుంది. వార్ మూవీ లవర్స్‌కు.. 1917 నిస్సందేహంగా ఓ థ్రిల్లర్. ఈ సినిమా మొత్తం మూడు అవార్డులను గెలుచుకున్నది. విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ ఎడిటింగ్ క్యాటగిరీల్లోనూ 1917కు అవార్డులు దక్కాయి.

సాయపడేందుకు సిద్ధం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ప్రాణాంతక కరోనా వైరస్ గుప్పిట చిక్కిన చైనాకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈమేరకు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌కు ఓ లేఖ రాశారు. ఈ వైరస్ మహమ్మారిని ఎదుర్కొంటున్న చైనా ప్రభుత్వంతోను, అక్కడి ప్రజలతోనూ సంఘీభావంతో పనిచేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఈ లేఖలో మోదీ పేర్కొన్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ సవాల్‌ను చైనాతో కలిసి ఎదుర్కొనేందుకు భారత్ ముందుకు వస్తుందని స్పష్టం చేసిన మోదీ ఇప్పటివరకు మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. అలాగే, హూబీ రాష్ట్రం నుంచి 650 మంది భారతీయులను స్వదేశానికి పంపడంలో సహకరించినందుకు చైనా అధ్యక్షుడికి మోదీ కృతజ్ఞతలు తెలిపారు. చైనాలో ఈ వైరస్ తీవ్రం కావడంతో అనేక దేశాలు తమ పౌరులను స్వదేశానికి రప్పించడంతోపాటు వారి కదలికలపైనా చైనాకు సంబంధించిన ఎగుమతులు, దిగుమతులపై కూడా ఆంక్షలు విధించాయి. భారత్ కూడా చైనాకు వెళ్లే లేదా అక్కడి నుంచి వచ్చే వారిపై ముందు జాగ్రత్త చర్యగా అనేక ఆంక్షలు విధించింది. ఇవన్నీ కూడా కొత్త వ్యక్తులకు, కొత్త ప్రాంతాలకు వైరస్ వ్యాప్తిని నిరోధించడానికేనని స్పష్టం చేసింది.

ఆస్తిపన్ను వసూళ్లకు పంచాయతీలకు టార్గెట్

బకాయిదారులకు నోటీసులకు రంగం సిద్ధం

ఆదిలాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలకు ఆస్తి పన్నులు లక్ష్యం నిర్దేశించగా గడువులోగా పన్నులు వసూలు చేయడానికి అధికారులు చర్యలు చేపట్టారు. గత ఏడాది నుంచి పన్నులు చెల్లించని వారిని గుర్తించారు. మొండి బకాయిదారులకు నోటీసులు సిద్ధం చేస్తున్నారు. గ్రామాల వారీగా ఆస్తి పన్ను లక్ష్యాన్ని నిర్దేశించారు. గడువులోగా వంద శాతం పన్నుల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 467 పంచాయితీలకు అనుబంధ గ్రామాలకు కలిపి 2019 – 20కి గాను 4.50 కోట్లను టార్గెట్ ఇచ్చారు. వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో ఇప్పటి వరకు 1.52 కోట్లు వసూలు కాగా.. 33.77శాతంగా నమోదైనట్లు జిల్లా పంచాయతీ అధికారులు వివరించారు. ఆర్థిక సంవత్సరానికి గడువు ఇంకా రెండు నెలలే ఉండగా.. అధికారులు పన్నుల వసూళ్లను ముమ్మరం చేస్తున్నారు. మొండి బకా యిదారులకు నోటీసులను సిద్ధం చేస్తున్నారు. గ్రామాల వారీగా ప్రత్యేక టీంల ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీల వారీగా పన్నుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు మార్గదర్శకాలు జారీ చేశారు. వారం పది రోజుల్లో పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ఇందు కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేస్తున్నారు. డప్పు చాటింపు, మండలాలు, మేజర్ జీపీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నారు. సకాలంలో ట్యాక్స్, నాన్ ట్యాక్సును వంద శాతం వసూలు చేసి రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లాను అగ్రస్థానం లో నిలపడానికి అధికారులు కృషి చేస్తున్నారు.

పాలమూరు డీసీసీబీ చైర్మన్ పదవికి పోటీ

రేసులో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే!

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి10 (ఆర్ఎన్ఎ): పాలమూరు జిల్లాలో సహకార రాజకీయం రసవత్తరంగా మారింది. డీసీసీబీ చైర్మన్ పదవి కోసం టీఆర్ఎస్‌లో రేస్ మొదలైంది. కుర్చీ దక్కించుకోవడానికి అన్ని స్థాయిల్లోని నేతలు అప్పుడే లాబీయింగ్ మొదలుపెట్టారు. హైకమాండ్ ప్రసన్నం చేసుకోడానికి ఆశావహులంతా తెలంగాణ భవన్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు నేతలు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సహకార ఎన్నికల సమరం మొదలైంది. జిల్లాలో పీఏసీఎస్ లను దక్కించుకునేందుకు అధికార పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. డిసిసిబి పై జెండా ఎగరేసేందుకు గులాబీ పార్టీ తహతహలాడుతోంది. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు సీనియర్ లు లాబీయింగ్ మొదలుపెట్టారు. చోటా మోటా లీడర్ లు సైతం తమదైన రీతిలో ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్ లు, మునిసిపల్ చైర్మన్ లుగా అవకాశాలు రాని నాయకులు డిసిసిబి చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఫలితంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో సహకార ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. నిజానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవి సహకార శాఖలో చాలా కీలకమైంది. ఈ పదవి పాలమూరులో ఎవరిని వరిస్తుందోనన్న చర్చ జిల్లాలో జోరుగా సాగుతోంది. ఉమ్మడి జిల్లాల విభజన జరిగినా డిసిసిబి మాత్రం పాత జిల్లాల పరిధిలోనే కొనసాగుతోంది. ఫలితంగా ఈ పదవికి ప్రాధాన్యం గతంలో కంటే కూడా పెరిగింది, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని పద్నాలుగు నియోజక వర్గాల్లో ఎనభై ఏడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ఇక్కడ డిసిసిబి పదవికి తీవ్ర పోటీ నెలకొంది, పదవి ప్రాధాన్యత దృష్ట్యా అందరినీ కలుపుకుపోయే స్వభావం ఉన్న వ్యక్తినే ఈ చైర్మన్ పదవికి ఎంపిక చెయ్యాలని అధిష్టానం భావిస్తోంది. ఈ పదవిపై ఆశలు పెట్టుకున్న పలువురు నేతలు జిల్లాకు చెందిన మంత్రులతో పాటు కేటీఆర్ ఆశీస్సుల కోసం హైదరాబాద్ కు క్యూ కడుతున్నారు. ఇక పాలమూరు డీసీసీబీ అధ్యక్ష పదవికి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. ఆయన హుస్నాబాద్ పీఏసీఎస్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు, గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పట్నం నరేందర్ రెడ్డికి కొడంగల్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. ఆ సమయంలోనే గుర్నాథరెడ్డికి ఎమ్మెల్సీ ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఎలాంటి పదవి దక్కలేదు. ఇప్పుడు ఆయన కూడా డీసీసీబీ చైర్మన్ పదవిపైనే ఆశలు పెట్టుకున్నట్టు తెలుస్తోంది. నాగర్ కర్నూలుకు చెందిన టీ ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి జక్క రఘునందన్ రెడ్డి కూడా డీసీసీబీ చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డితో కలిసి కేటీఆర్ వద్ద ఈయన లాబీయింగ్ చేస్తున్నట్టు సమాచారం. మరోవైపు జూపల్లి భాస్కరరావు, కొల్లాపురి నియోజకవర్గానికి చెందిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, మహబూబునగర్ నియోజవర్గం నుంచి కొరమాని వెంకటయ్య, బాలనగర్ మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డిలు డిసిసిబి చైర్మన్ పదవి కోసం తీవ్ర ప్రయత్నాల్లో ఉన్నట్టు తెలుస్తోంది. మొత్తమ్మీద పాలమూరు డిసిసిబి చైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనని ఆసక్తి ప్రస్తుతం అందరిలో నెలకొంది. అయితే అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందనేది మాత్రం ఇప్పటికైతే అంతుబట్టడం లేదు.

ప్రజావాణి సమస్యలపై తక్షణ స్పందన

అధికారులకు కలెక్టర్ సూచన

వరంగల్‌అర్బన్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ప్రజా విన్నపాలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణీ జిల్లా కలెక్టర్‌కు మొదటిది అయినందున ప్రజా విన్నపాలపై పరిష్కారం కోసం స్పష్టంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. విన్నపాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లా నలుమూల నుండి వచ్చి తమ వ్యక్తిగత సామాజిక సమస్యల గురించి విన్నపాలను అందించే నేపథ్యంలో వారు చెప్పిన సమస్యలను శ్రద్ధగా విని అట్టి సమస్యల పరిష్కారం చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. వినతులు జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో పరిష్కారం. అవుతుందా ముందుగానే గ్రహించి వారికి స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ప్రజావాణిలో యే సమస్యల ఎక్కువగా వస్తున్నయో గ్రహించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా భూ సంభందించిన సమస్యలు ఎక్కువగా వస్తున్నట్లు గమనించినట్లు ఇతర అంశాల పై కూడా దరఖాస్తులు విన్నపాలు వస్తున్నందున వాటికి లాజికల్ పద్ధతిలో అంటే అట్టి విన్నపాలు పరిష్కారం అవుతుందా లేదా అనే విషయాన్ని అర్జీదారునుకి తెలియజేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు ప్రజా విన్నపాలపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యలు యే స్థాయిలో జరిగేవి ఆ స్థాయిలోనే జరిగే విధంగా క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో జేసీ దయానంద్ , డి ఆర్ ఓ వోతీలాల్, జడ్పీ సిఈఓ శ్రీమతి ప్రసునారాణీ, ఆర్డీవో వెంకరెడీ పి డి మెప్మా జిల్లా శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో విద్యుత్ ఛార్జీల పెంపు

గృహవినియోగదారులపై పడనున్న భారం

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. 500 యూనిట్లు పైబడిన వారికి యూనిట్‌కు 90పైసలు చొప్పున పెంచింది. 500 యూనిట్లు పైబడిన వారికి గతంలో రూ.9.05పైసలుగా ఉండగా.. ప్రస్తుతం రూ.9.95పైసలుగా టారిఫ్ నిర్ణయించారు. విద్యుత్ ఛార్జీల పెంపు భారం కార్పొరేట్ సంస్థలతో పాటు రాష్ట్రంలోని 1.35లక్షల గృహ వినియోగదారులపై పడనుంది. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని సింగరేణి భవన్‌లో ఏపీ ఈఆర్సీ ఛైర్మన్ సీవీ నాగార్జునరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఏపీ తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ, దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థలకు 2020-21 సంవత్సరానికి రూ.14,349.07 కోట్ల ఆదాయం అవసరమవుతుందని తెలిపామన్నారు. రాష్ట్రంలో 9,500 మిలియన్ యూనిట్ల మిగులు విద్యుత్ ఉంటుందని అంచనావేసినట్లు చెప్పారు. ఈలోటును భర్తీ చేసేందుకు విద్యుత్ ఛార్జీలు పెంచినట్లు చెప్పారు. అదనంగా విద్యుత్ కొనుగోలుకు అనుమతి వెల్లడించారు. పెంచిన విద్యుత్ ఛార్జీల నిరాకరించినట్లు చెప్పారు. ఈసారి కారణంగా ప్రభుత్వ సంస్థలు, కార్పొరేట్ వ్యవసాయానికి వక్కా ప్రణాళిక సంస్థలపై రూ.13 00 కోట్ల భారం రూపొందించామని, ప్రభుత్వ పాలసీ పడుతుందని తెలిపారు. వినియోగదారులకు ప్రకారం రైతులకు 9గంటల విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వానికి రూ.2,893.48 కోట్ల ఇస్తామన్నారు. ప్రభుత్వ సబ్సిడీ పెరిగిందని, ఆర్థిక భారం తగ్గిస్తూ రెండు పంపిణీ సంస్థల క్రమంగాసబ్సిడీని ఉపసంహరించుకునే నికర లోటు రూ.10,060.63 కోట్లుగా మార్గాలను అన్వేషిస్తామన్నారు. లోటు పాట్లు నిర్ధారించినట్లు వెల్లడించారు. వ్యవసాయ ఉంటే వచ్చే ఏడాది వినియోగదారులకు రూ.8,353.58 కోట్లు సరిదిద్దుకుంటామని ÷ాగార్జునరెడ్డి సబ్సిడీ రూపంలో చెల్లించేందుకు అంగీకారం వివరించారు

తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు వర్షాలు

వెల్లడించిన వాతావరణ కేంద్రం

విశాఖపట్నం,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): తెలుగు రాష్ట్రాల్లో నేడు కూడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రెండు రాష్ట్రాల్లో పలు చోట్ల ఆదివారం వర్షాలు పడ్డాయి. దక్షిణ ఒడిశా, దాని పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది.

ఇది సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఆవరించి ఉంది. రాష్ట్రంలో ఆగేయ, తూర్పుదిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో కోస్తాంధ్రలో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గంటకు 40 కి.మీ. వేగంతో గాలులు వీస్తుండటంతో కోస్తా తీరంలో సముద్రం అలజడిగా ఉంటుందని హెచ్చరించారు. రాత్రి వేళల్లో రెండు మూడు రోజుల పాటు చలిగాలులు ప్రభావం కనిపిస్తుందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. హైదరాబాద్‌లో శీతలగాలులు ఉపరితల ఆవర్తనం ఫలితంగా ఆదివారం హైదరాబాద్‌లో పలు చోట్ల శీతలగాలులతోపాటు చిరు జల్లులు కురిశాయి. ఆదివారం నగరంలో సాధారణం కంటే 8.2 డిగ్రీలు తక్కువగా 23 డిగ్రీల సెల్సియస్ పగటి ఉష్ణోగ్రత నమోదైంది. నగరంలో అత్యధికంగా రాజేంద్రనగర్‌లో 27 మి.మీ, ఉప్పల్‌లో 26, అల్వాల్‌లో 19.8, సికింద్రాబాద్‌లో 16 మి.మీ వర్షపాతం నమోదైంది. సోమవారం అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది.

ఎంఇవో కార్యాలయ ఉద్యోగి దారుణ హత్య

-గొంతుకోసి అంతమొందించిన దుండగులు

భద్రాద్రికొత్తగూడెం,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం మండలం, లచ్చిగూడెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి దారుణం చోటుచేసుకుంది.

కొందరు దుండగులు ఓ వ్యక్తి గొంతుకోసి హత్యచేశారు. వివరాల్లోకి వెళితే రామకృష్ణ అనే వ్యక్తిని, భార్య చూస్తుండగానే దుండగులు ఆయన గొంతు కోసి అక్కడి నుంచి పారిపోయారు. మృతుడి భార్య బోరున విలపించడంతో విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

హూటాహూటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. రామకృష్ణ దుమ్ముగూడెం ఎంఇఒ కార్యాలయంలో సీఆర్పీగా విధులు నిర్వహిస్తున్నట్టు సమాచారం. ఈ హత్యకు భూతగాదాలే కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు.

కరీంనగర్ ఐటి టవర్‌కు 18న ప్రారంభోత్సవం

స్థానికంగానే యువతకు ఉద్యోగాలు వెల్లడించిన మంత్రి గంగుల, వినోద్

కరీంనగర్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): కరీంనగర్‌లో నిర్మించిన ఐటీ టవర్‌ను ఐటిశాఖ మంత్రి కెటిఆర్ ఈనెల 18న ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్,మంత్రి గంగుల కమలాకర్‌లు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. గతంలో అనివార్య కారణాల వల్ల టవర్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. కరీంనగర్‌లో జరిగిన మీడియా సమావేశంలో వీరు వెల్లడించారు. హైదరాబాద్‌తో